ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 39
సంచిక : 40
పేజీలు : 2

మంగళవారం, సెప్టెంబర్ 30, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఆరు నెలల వేతనాలు విడుదల చేయాలి

- ఎమ్మెల్యే కి 104 సిబ్బంది వినతి



**టీ మీడియా, సెప్టెంబర్ 29,కొత్తగూడెం**: వైద్య ఆరోగ్య శాఖ 104 సర్వీసులో పని చేస్తున్న సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం వారు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా 104 సర్వీస్ లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లకు గత ఆరు నెలలుగా జీతాలు విడుదల చేయకపోవడంతో ఆర్థికపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు తమ ఆవేదనను విన్నవించారు. అదే విధంగా కొత్తగూడెం పరిధిలో గత 17 సంవత్సరాలుగా పని చేస్తున్న డ్రైవర్లను, డాటా ఎంట్రీ

మిగతా 2లో

### మొదటి విడతలోనే

# పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

- అభ్యర్థుల ఎంపికకు కమిటీలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**టి మీడియా,సెప్టెంబర్ 29,కూసుమంచి:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.



## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా, సెప్టెంబర్ 29,ఖమ్మం:**స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో గ్రీవెన్స్ అనంతరం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో పనిచేసి ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని అన్నారు.ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని, గతంలో వచ్చిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని, వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో సాగు అవుతున్న పంట విస్తీర్ణం వివరాలు సేకరించి అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందిపై వేధింపులు ఆపాలి

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**టీ మీడియా, సెప్టెంబర్ 29,కొత్తగూడెం :** ఆర్టీసీ సిబ్బందిపై అధికారులు వేధింపులు ఆపాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ప్రయాణీకుల సౌకర్యం, బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని సూచించారు. సోమవారం సాయంత్రం కొత్తగూడెం బస్టాండ్‌ను, పరిసర ప్రాంతాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపం వల్లే ఆర్టీసీ బస్టాండు అసౌకర్యాలకు నిలయంగా మారిందని, అధికారులు తీరు మార్చుకుని సౌకర్యాల మెరుగుపై దృష్టి సారించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండుకు నిత్యం వేలాది మంది ప్రయాణికులు వచ్చి పోతుంటారని, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం, ఆవరణ పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తోందని, దీన్ని సరిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిబ్బందిని వేదించడంపైనే దృష్టి సారిస్తున్న విషయం తనదృష్టికి వచ్చిందని, దీన్ని సరిచేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, బస్టాండు నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల కోసం ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, త్వరలో నిధులు మంజూరవుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు కందుల భాస్కర్, ఆర్టీసీ అధికారులు ఉన్నారు.







## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా, సెప్టెంబర్ 29,ఖమ్మం**: ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తమ స్థలంలో అక్రమంగా కాలువ తవ్వారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం మమత రోడ్డుకు చెందిన సాంబశివరావు, తనకు స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ వస్తున్నదని, తనకు ప్రభుత్వ ఇండ్ల స్థలం లేదా వ్యవసాయ భూమి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కళాశాల మైదానం నందు దీపావళి షాపులు ఏర్పాటు చేయటకు అనుమతి ఇప్పించాలని కోరుతూ వ్యాపారస్థులు దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ ను వెంటనే పూర్తి చేయాలి



## ఐక్యత, ప్రేమాభిమానాలకు సహపంక్తి భోజనాలు దోహదం

**టీ మీడియా, సెప్టెంబర్ 29,రామవరం:** సహపంక్తి భోజనాలు మనలో ఐక్యత, ప్రేమాభిమానాలను పెంపొందించడంలో దోహద పడుతాయని, సింగరేణి ప్రాంతంలో కార్మికుల ఐక్యతకు ఇవి నిదర్శనాలని కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సీహెచ్ రామకృష్ణ అన్నారు. దేవి నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అచ్యుతరామయ్య, రాజారాం, నిఖిల్, సుమంత్, కమిటీ సభ్యులు, సివిల్ కాంట్రాక్టర్స్ గుట్టకింద శ్రీనివాస్, సాంబ శివరాజు, కృష్ణారెడ్డి, కె.కిశోర్, చిట్టి సంపత్ రెడ్డి, ఏటీఎం శ్రీనివాస్, కుంచం మల్లయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, పల్లపు శ్రీనివాస్, సిరిసిల్ల రమేష్, మేఘనాదం, ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





## 5న సిపిఐ శత వసంత సన్నాహక సమావేశం

**-హాజరుకానున్న రాజా, నారాయణ, పువ్వాడ**

**టీ మీడియా, సెప్టెంబర్ 29,ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సభకు సంబంధించి ఆహ్వాన సంఘ -సన్నాహక సమావేశం అక్టోబర్ ఐదున ఎస్ఆర్ గార్డెన్స్లో జరుగుతుందని సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు ఎస్, సాబీర్ -పాషా, దండి సురేష్ లు నేడొక ప్రకటనలో తెలిపారు. ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం ఐదున మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహిస్తారన్నారు. -ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, గౌరవ అతిథులుగా బినాయ్ విశ్వం, కె. నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి హాజరవుతారని పాషా, సురేష్ లు -తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి ఎం. వీరపాండ్యన్, పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, కర్ణాటక రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి -సుందరేష్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పర్ష పద్మ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, ఈటి నర్సింహా, బాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

## జాతరకు ముస్తాబవుతున్న కోట మైసమ్మ దేవాలయం

**టీ మీడియా, సెప్టెంబర్ 29, సింగరేణి (కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి లోని కోట మైసమ్మ అమ్మవారి దేవాలయ ప్రాంగణం దసరా ఉత్సవాలకు శరవేగంగా ముస్తాబు అవుతోంది. శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహక అధికారి కే. వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ జాతర 2వ తారీఖు నుండి 6వ తారీఖు వరకు కొనసాగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో , జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్, కొలంబస్ లాంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ శాఖల సమన్వయంతో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశారు, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా నిఘా ఏర్పాటు కూడా జారీ చేయబడ్డదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు కైలాష్ శర్మ, సాయిరాం శర్మ, జూనియర్ అసిస్టెంట్ పగడాల మోహన్ కృష్ణ, పర్స సాయి తదితరులు పాల్గొన్నారు.



**సిపిఐ (ఎం) డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్**

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఖమ్మం:**
నూతనంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్ ను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ కోరారు. ఈమేరకు సోమవారం కార్మిక, కర్షక,వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీ , ఛైర్మన్ లకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మోడల్ మార్కెట్గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చారని,18 నెలల్లో రెండు విడతలుగా ఆధునీకరణ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు.కానీ ఇప్పటివరకు మార్కెట్లో ఒక్క షెడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో మార్కెట్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.సీజన్ అతి దగ్గరలో ఉన్నందున పనులు పూర్తి కాకపోవటంతో రైతులు, వ్యాపారస్తులు ,కార్మికులు బాగా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీను ఎర్ర గోపి ఎల్లంపల్లి వెంకట్రావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీను, నాయకులు పత్తిపాక నాగ సులోచన, ఎస్.కె ఇమామ్ , ఎస్ కే సైదులు, ఎర్ర రంజిత్ ,వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, రమణారెడ్డి ఎస్ సుధీర్,మేడ బోయిన లింగయ్య, పగడాల మోహన్ రావు ,రావుల శ్రీను ,బండి నవీన్ , మెటికల ఈశ్వర్ , సురేష్ , పోతురాజు జార్జి , బండ్లమూడి వెంకటేశ్వరరావు,కార్మిక సంఘ నాయకులు మద్దిసత్యం, హెచ్ పీరయ్య, యర్రా మల్లిఖార్జున్, రమేష్ , వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## కేకెసి జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్

**టి మీడియా,సెప్టెంబర్ 29,ఖమ్మం:**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ని ఆ సంఘం రాష్ట్ర ఛైర్మన్ కౌశల్ సమీర్ నియమించడం జరిగింది. అట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర కమిటీ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ... జిల్లా లో అసంఘటిత కార్మికులు అయిన హమాలీ, ఆటో మోటర్, భవన నిర్మాణ, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు జిల్లా మంత్రివర్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు తుమ్మల నాగేశ్వరరావు గారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ గారి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.





# పరుచూరి రాధమ్మ మృతి

**-సిపిఐ నేతల నివాళి**

**టీ మీడియా, సెప్టెంబర్ 29,ఖమ్మం :** సిపిఐ సీనియర్ నాయకురాలు పరుచూరి రాధమ్మ (82) మృతిచెందారు. సోమవారం సిపిఐ నేతలు ఆమె మృతదేహానికి ఖమ్మంలోని ఆమె స్వగృహంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1977లో ఇప్పటి రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో పరుచూరి ఆదినారాయణ, పరుచూరి లక్ష్మి నారాయణ అనే సోదరులను రాజకీయ ప్రత్యర్థులు హతమార్చారు. అమరులలో ఒకరైన పరుచూరి -లక్ష్మి నారాయణ సతీమణి పరుచూరి రాధమ్మ దశాబ్ద కాలానికి పైగా హైదరాబాద్లోని సిఆర్ ఫౌండేషన్లో తమ శేష జీవితాన్ని -గడిపారు. కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మం తీసుకు వచ్చారు రాధమ్మ తన జీవిత కాలం కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేశారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పరుచూరి లక్ష్మి నారాయణ సోదరులు పరుచూరి సూర్యనారాయణ, కుమారుడు పరుచూరి రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రఘునాథపాలెం మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, రావెళ్ల సురేష్, వాసు తదితరులు నివాళులర్పించారు.

## డబుల్ బెడ్ రూంలో అర్హులకు మొండి చేయి

**సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చిరంజీవి**

**టీ మీడియా, సెప్టెంబర్ 29, అశ్వారావుపేట**
:గ్రామ సభ పెట్టకుండానే లాటరీ నిర్వహించి గతంలో లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ కొత్తగా డబుల్ బెడ్ రూం లబ్ధిదారులను ఎంపిక చేయడం అన్యాయం అని సీపీఐ (ఎం) మండల కమిటీ తరపున జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి, మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ లు తీవ్రంగా ఖండించారు. సోమవారం 11 గంటలకు స్థానిక ఎన్నిక నోటిఫికేషన్ వస్తుందని తెలిసి ఉదయాన్నే ఆగ మేఘాలు మీద కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేయడం ఓట్లు కోసమే నా అంటూ ధ్వజం ఎత్తారు. 2015 %-% 2016 ఆర్థిక సంవత్సరం లో మంజూరు అయిన గృహాలను ఐటీడీఏ ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్మించి 2019 %-% 2020 ఆర్థిక సంవత్సరం రెవిన్యూ శాఖ కు అప్పగించారని,అనంతరం రెండు సార్లు దరఖాస్తులు స్వీకరించి లబ్ధిదారులను ఎంపిక చేయకుండా నేడు అడాహుడి ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు ఏమి చెప్తే అధికారులు అదే చేస్తారని మండల స్థాయి అధికారి వ్యాఖ్యానించడం విచారకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.



## ఎమ్మెల్యేకు దినసరి కార్మికుల వినతి

**టీ మీడియా, సెప్టెంబర్ 29,అశ్వారావుపేట** :గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేస్తున్న దినసరి కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 18 వ రోజుకు చేరుకుంది. సోమవారం డైలీ వేస్ వర్కర్స్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తమ డిమాండ్ లను ప్రభుత్వానికి తెలియ పరచాలని కోరుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బత్తుల శ్రీను, సీఐటీయూ నాయకులు మురహరి రఘు మాట్లాడుతూ దినసరి కార్మికులు గిరిజన ఆశ్రమ వసతి గృహాలలో ఎంతోకాలం నుండి పేద పిల్లలకు వంట నిర్వహణ చేసి పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 64 ను తీసుకొచ్చి రూ.11 వేల రూపాయలు వేతనం తీసుకోవాలి అని చెప్పడం ఆదివాసి కార్మికులను, బలహీనవర్గాల శ్రామికులు ను అవమానపరచడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు,నాగమణి,శ్రీను, అరుణ,దాసు,అప్పారావు, లక్ష్మి పాల్గొన్నారు.

## ఆరు నెలల వేతనాలు విడుదల చేయాలి

ఆపరేటర్లను ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు పంపుతూ డీఎంఈ మెడికల్ కళాశాలకు అనుసంధానం చేశారని, తద్వారా తమకు వచ్చే చాలీచాలని జీతంతో దూర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగించాలంటే ఇబ్బందులు పడుతామని తమపైనే ఆధారపడి తల్లిదండ్రులు, కుటుంబం ఉందని ఎమ్మెల్యేకు తమ గోడును వెలిబుచ్చారు.తమను తిరిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కానీ, ఖాళీగా ఉన్న డీఎం అండ్ హెచ్ కార్యాలయానికి అనుసంధానం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ అంశంపై డీఎంఈతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎండీ.అక్రం, ఎ.రమాదేవి, ఉన్నారు.

